

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 28 మే 2025

పేజీలు 8

# యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**యోగాంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి**

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

భారతీయుల సనాతన సంపద అయిన యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ డాక్టర్ వెంకటే శ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారిలు జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక కృష్ణా పురం ఠాణా నుండి నాలుగుకాళ్ల మండపం వరకు ర్యాలీ నిర్వ హించి, మానవహారంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలరోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నంలో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్ర మానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని అన్నారు. నెలరోజులు పాటు యోగాపై ప్రజలకు అవగాహన, ప్రయోజనాలు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొంచామని అన్నారు. ఈ నెల 21 న మహిళా వర్సిటీలో యోగా దినోత్సవాన్ని ప్రారంభించామని, అప్పటి నుండి ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి యోగా పై అవగాహన వచ్చేలా రానున్న 25 రోజుల్లో మన జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత, విశిష్టత కలిగిన 5 ప్రదేశాల్లో తిరుమల, శ్రీహరి కోట, చంద్రగిరి కోట, శ్రీకాళహస్తి, ఎస్.వి జూ పార్క్ లలో యోగా పై పలు అవగాన కార్యక్రమాలు నిర్వహించబోతు న్నామని అన్నారు. ఈ నెల మే 29న ఎస్.వి జూపార్క్‌లో మొదలు జూన్ 19 వరకు ఈ 5 ప్రదేశాలలో వాటి ప్రాముఖ్యతను పెంపొందించే లా 1000 మందితో కూడిన యోగా శిక్షణ నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. దీంతో పాటు రాష్ట్ర స్థాయి

మిగతా 8లో





# శాస్త్రోక్తంగా వేణుగోపాలుని చక్రస్నానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్స వాలు బాగా మంగళవారం సాయంత్రం ధజావరోహణంతో ముగిశా యి. వేద పండితులు గరుడ పటానికిగరుడమాలకు ప్రత్యేక పూజలు చేశారు. గరుడ స్తంభం పైనున్న ధ్వజమాలను వైగఖానస ఆగమ శాస్త్రోక్తంగా కిందకు దించడంతో స్వామి వారికి బ్రహ్మోత్సవాలు పరి సమాప్త మయ్యాయి. రుక్మిణి సత్యభామ సమేతుడైన స్వామి వారు తిరుమాడ వీధుల్లో విహ రించారు. కంకణ భట్టాచార్యులు కలస ప్రోక్షణ జరిపారు. ప్రత్యేక పూజ అనంతరం భక్తులకు సర్వదర్శన కల్పించారు. ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి తోమాల కొలువు పంచాంగ

మిగతా 8లో



# జిల్లాలోని ఆర్టీసీ బస్ స్టేషన్లలో శుభ్రత పాటించాలి

**ఆర్టీసీ బస్సులన్నీటిని సమయ పాలనా ప్రకారం నడపాలి**


**జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్ స్టేషన్లలో శుభ్రత పాటించాలని, ఆర్టీసీ బస్సులన్నీటిని సమయ పాలనా ప్రకారం నడపా లని సంబంధిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ అధికారులను కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, తిరుపతి జిల్లాలోని అన్ని బస్సు డిపో మేనేజర్లకు దిశా నిర్దేశం చేసారు. కలెక్టర్ జిల్లాలోని అన్ని బస్ స్టేషన్లలో శుభ్రత పాటించాలని, పరిసరాల ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, టాయి లెట్స్ నిర్వహణ, నీటి సౌకర్యం బాగుండాలని ఆదేశించారు. ప్రయాణికులు ప్రయాణించే బస్సు లు అన్ని కండిషన్‌లో ఉండేటట్లు చూసుకుంటా ఏదైనా మరమ్మత్తులు వచ్చిన వెంటనే మరమ్మ త్తులు చేయాలని లేని పక్షంలో వేరే బస్సులను వేయాలని తెలిపారు. ప్రయాణికులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవల సిన బాధ్యత సంబంధిత డిపో మేనేజర్లదే అని ఆదేశించారు.ప్రయాణికుల సౌకర్యార్థం, సూచిక బోర్డులను, బస్సు టైమింగ్ వివరాలను హెల్ప్ డెస్క్‌ను ప్రతి బస్టాండు నందు ఏర్పాటు చేయా లని సూచించారు. ప్రయాణికులకు అవసరమైన బస్సు సమయంలో పట్టిక అందుబాటులో ఉండాలని డ్రైవర్లు, కండక్టర్లు చిరునవ్వుతో ప్రయాణికులను బస్సులో ఎక్కించుకోవాలని, ప్రయాణికులు కోరిన చోట వారిని దింపాలన్నా రు. బస్సులను క్రమం తప్పకుండ శుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రతి

మిగతా 2లో





## శివయ్య సేవలో కర్ణాటక హైకోర్టు జడ్జి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు కర్ణాటక రాష్ట్ర హైకోర్టు జడ్జ్ ఈ.ఎస్ ఇంద్రేష్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారికి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.

## మహానాడులో శ్రీకాళహస్తి ఎస్సీవీ నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు ఆధ్వర్యంలో



కడప తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఎస్సివి నాయుడు, ముని రామయ్య, రాష్ట్ర కార్యదర్శిలు గాలి చలపతినాయుడు, దశరదాచారి, నాయకులు రమణమూర్తి,పేట బాలాజీ రెడ్డి, కొనతనేరి సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, హరి నాయుడు, గోగినేని సురేష్, మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.


## మహానాడుకు కదలిన పసుపుదళం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో నిర్వహిస్తున్న మహానాడు కోసం చిత్తూరు పసుపుదళం కదలి వెళ్ళింది. చిత్తూరు ఎమ్మెల్యే గురజాలజగన్ మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు నగర పాలక, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల సీనియర్ నాయకులు, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జిలు మంగళవారం ఉదయం ఎమ్మెల్యే నివాసం నుంచి మహానాడు కోసం కడప బయలుదేరి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా కడపలో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జరుపుకునే పసుపు పండగ అని, ఈ పండుగలో అందరూ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనాలన్నారు.



## భక్తులతో కిటకీటలాడిన శనీశ్వరాలయం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** శనీశ్వర స్వామి జయంతి పర్వదినం సందర్భంగా మంగళవారం



పుంగనూరు మరవలోని శనీశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది ఉదయాన్నే అర్చకులు స్వామివారి శిలా విగ్రహానికి ఫల పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం శాంతి హోమం నిర్వహించారు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మహానాడులో బిఎంఆర్ ట్రావెల్స్ అధినేత

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కడపలో మూడు రోజులపాటు జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో తిరుపతికి చెందిన బి.ఎం.ఆర్ ట్రావెల్స్ అధినేత, ఏర్పేడు మండల టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గొడుగు మునిరాజా యాదవ్ మొదటిరోజు మంగళవారం హాజరయ్యారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం నుండి టీడీపీమండల అధ్యక్షులు పేరం నాగరాజునాయుడు, కార్య నిర్వక కార్యదర్శి పుప్పాల సుబ్రహ్మణ్యం, మడిపాక మాజీ సర్పంచ్ రవి నాయుడు, టిడిపికి చెందిన దేవేందర్ నాయుడు గుణ యాదవ్, గోల్డ్ మాన్ శివ పార్టీ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లినట్లు బొడుగు మునిరాజు యాదవ్ తెలుగు చెప్పారు.



## రోవర్ స్కాట్ లీడర్, రేంజర్ లీడర్ యూనిట్లను రెన్యూవల్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన రోవర్ స్కాట్ లీడర్లు, రేంజర్ టీం లీడర్లు తమ యూనిట్లను రెన్యూవల్ చేసుకోవాలని జిల్లా రోవర్ కార్యాలయం కమీషనర్ టి. రమేష్ బాబు ఒక ప్రకటనలో కోరారు. గతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో రోవర్ స్కాట్ లీడర్, రేంజరు లీడరుగా శిక్షణ పొంది, రెన్యూవల్ చేసుకోక పోయినా, ప్రస్తుతం వారి సర్టిఫికెట్లు, యూనిట్ సభ్యుల వివరాలను రాష్ట్ర సహాయ కార్యనిర్వాహక కమీషనర్ ఎన్. కోటేశ్వరరావు వాట్సాప్ 9666223796, 9494750614 టి. రమేష్ బాబుకు పంపాలని కోరారు. రెన్యూవల్ చేసుకున్న రోవర్లు, రేంజర్లను మాత్రమే ప్రముఖ ఆలయాలలో సేవలకు అవకాశం కల్పిస్తారని చెప్పారు.

## యువకుడి పై మిస్సింగ్ కేసు నమోదు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం పంజానిసత్రం గ్రామానికి చెందిన బత్తిన నాగరాజు కుమారుడు బి.గణేష్ స్థానిక పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ ఎదురుగా గల వారి హోటల్ వద్ద తన అక్క వద్దకు వెళ్లి వస్తానని 26వ తేదీ సోమవారం ఉదయం వెళ్లాడని అప్పటినుండి తన కుమారుని ఆచూకీ తెలియలేదని తల్లి ద్రాక్షాయని మంగళవారం పెద్దపంజాణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. గణేష్ సోమవారం తన అక్క గిరిజమ్మ ఇంటికి వెళ్తానని ఇంట్లో చెప్పి కనిపించకుండా పోవడముతో గణేష్ తల్లి ద్రాక్షయని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ చంద్రబాబు మిస్సింగ్‌గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## జిల్లాలోని ఆర్టీసీ బస్ స్టేషన్లలో శుభ్రత పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

బస్సు స్టేషన్ల నందు ప్రయాణికులు. త్రాగడానికి ఆర్‌వో త్రాగునీరునే అందించాలని తెలిపారు.బస్ స్టేషన్లలో గల షాపులలో వుండే వస్తువులను ఎమ్మార్పీ ధరలకె అమ్మాలని, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మ రాదని ఆదేశించారు. ఆలా అమ్మిన దుకాణం పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎదో ఒక సమయంలో అనుకోకుండా బస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తానాని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి కనితి వెంకట్రావు తిరుపతి బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ డి రామచంద్ర నాయుడు తిరుమల డిపో మేనేజర్ విశ్వనాథం తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రగిరి మండలంలోని రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన డీఎస్ఓ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ దుకాణాలను తనిఖీ చేపట్టిన జిల్లా స్థాయి అధికారులు. ఇందులో భాగంగా మంగళవారం చంద్రగిరి మండలంలోని రేషన్ దుకాణాలను పౌరసరపాల శాఖ డీఎస్ఓ శేషాచల రాజు, సి.ఎస్.డి. టిగంగయ్య ,మండలంలోని రేషన్ దుకాణాలలో హెచ్చుతగ్గులను, ప్రజా పంపిణీ వ్యవస్థపరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రవర్తి రెడ్డి, లోకేశ్వరి, శ్రీనావతి, గిరి, తదితర డీలర్లు పాల్గొన్నారు.



## కిషోర బాలికల భద్రతపై అవగాహన కల్పించాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** కిషోర బాలికల భద్రతపై ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సచివాలయ మహిళా పోలీస్ జ్ఞాన ప్రసూనాంభిక తెలిపారు. మంగళవారం రొంపిచెర్ల గ్రామ పంచాయతీలోని ముత్యాలమ్మ గుడి అంగన్వాడీ కేంద్రంలో ప్రజలకు, కిషోర బాలికల భద్రతపై అవగాహన కల్పించారు. మాట్లాడుతూ కిశోర బాలికలకు పూర్తి స్థాయిలో లింగ సమానత, బాలల హక్కులు, కౌమార బాలికల నాయకత్వం గురించి వివరించారు. కిషోర బాలికలకు వారికి రుతుక్రమ లింగ అసమానత, రక్షణ, సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ భద్రత తదితర అంశాలపై గురించి వివరించారు. అలాగే ఫోక్సో చట్టము, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సుధాకర్ రెడ్డి, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.



## పుష్పత్ స్టీల్ ఫ్యాక్టరీ కార్మికుడు మృతి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం పుష్పత్ స్టీల్ ఫ్యాక్టరీ కార్మికుడు ఫ్యాక్టరీ వద్ద రోడ్డు దాటుతూ వాహనం ఢీకొని చనిపోవడం జరిగింది. సోమవారం రాత్రి సుమారు 10.30 గంటలు సమయంలో పుష్పిత్ స్టీల్ ఫ్యాక్టరీలో లేబర్ పని చేయు రిషికేషే. వయస్సు 33 సంవత్సరాలు తండ్రి లేట్ ఓం ప్రకాష్ , టియారీ గ్రామం , మణిరం పోస్ట్, అలీగడ్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి తన స్నేహితులతో పాటు పుష్పిత్ స్టీల్ ఫ్యాక్టరీ ఎదురుగా రోడ్డు దాటుతుండగా ఒక గుర్తు తెలియని వాహనం రిషికేషను అతివేగంగా అజాగ్రత్తగా సదరు వాహన డ్రైవర్ నడిపినందువలన జరిగిన రోడ్డు ప్రమాదంలో రిషికేష్ కు బలమైన రక్త గాయాలు కావడంతో అక్కడి కక్కడే చనిపోయారని ఏర్పేడు మండలం పోలీసులు తెలిపారు. ఏర్పేడు సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇల్లు కూల్చిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ మండలం తిరుమల నగర్ పంచాయతీ చెందిన వేణుగోపాల్ కాలనీలో సోమవారం రాత్రి 12 గంటలకు దాదాపు 300 మంది రౌడీలు ఆకతాయిలు ఏడు జెసిబిలు ఒక ట్రాక్టర్‌తో కాలనీలోకి చొరబడి కరెంటు వైర్ కట్ చేసి ఇళ్లు కూల్చడం, అడ్డు వచ్చిన వారిని కొట్టడం ఇళ్లల్లోకి చొరబడి పిల్లలు మహిళలను వృద్ధులను ఇష్టానుసారంగా బయటపడేసి కమ్యూనికేషన్ లేకుండా వారి ఫోన్లను ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురిచేసి మొత్తం 80 ఇళ్లను నేలమట్టం చేశారు. మంగళవారం సిపిఎం బృందం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఇరువురు మాట్లాడుతూ బుల్డోజర్ రాజకీయాలు ఎక్కడో ఉత్తరప్రదేశ్ ప్రాంతాల్లో మనం చూసాం కానీ నేడు అదేరకమైన పద్ధతి ఆంధ్ర రాష్ట్రంలో కూడా కొనసాగుతుందన్నారు. 2012లో ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయకపోయినా కూలీనాలీ చేసుకుని కూడగట్టుకుని లక్షలాది రూపాయలు పోగేసుకుని రుద్ర గోపి శ్రీనివాసులు రెడ్డిని వ్యక్తుల దగ్గర 80 మంది ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. అర్ధరాత్రి దాదాపు 300 మంది పైన ఆకతాయిలు పూటుగా మద్యం సేవించి ఇళ్లను ధ్వంసం చేయడం, అడ్డొచ్చిన వారిని కొట్టడం ఒక ఇంట్లోకి చొరబడి ఐదు సవర్ల బంగారు రూ.20వేలు క్యాష్‌ను తీసుకుని వెళ్లాంన్నారు. ఈ ఘటనపై చంద్రబాబు నాయుడు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కందారపు మురళి కే వేణుగోపాల్ ,ఎస్ జయచంద్ర ,పి సాయి లక్ష్మి ఎస్డి మోదిన్ పాల్గొన్నారు.



## మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్ కెమెరాతో తిరుచానూరు పోలీసు స్టేషన్ పరిధిలో నైట్ బీట్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో అధునాతన మాట్రిక్ థర్మల్4 డ్రోన్ కెమెరాతో తిరుచానూరు పోలీసు స్టేషన్ పరిధిలో నైట్ బీట్ నిర్వహించడం జరిగింది. దామినేడు ఇందిరమ్మ కాలనీ పరిధిలోని ఖాళీ ప్రదేశంలో హిజ్రాలు అటుగా వెళ్ళుతున్న వాహనాలను ఆపి ఇబ్బంది పెడుతున్న దృశ్యాలను నైట్ డ్రోన్ కెమెరాలో కనిపించడం జరిగినది. వేంటనే పోలీసులు, అదే ప్రదేశంలో నైట్‌బీట్ నిర్వహిస్తున్న సిబ్బంది అక్కడకు వెళ్ళి వారిని ప్రశ్నించడం జరిగింది. ఊరికినే ఇక్కడకు వచ్చామని హిజ్రాలు సమాధానం చెప్పగా రాత్రి సమయంలో ఈ ప్రదేశంలో ఉండ కూడదని కౌన్సిలింగ్ ఇచ్చి పంపినామని పోలీసులు తెలిపారు. మరోసారి ఇక్కడ కనిపించవద్దని, ఇటుగా వెళ్ళుతున్న వారిని ఇబ్బందులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందని పోలీసులు తెలిపారు.





## మండల స్త్రీ శక్తి భవనంలో మొదటి రోజు యోగాంధ్ర

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని మండల స్త్రీ శక్తి భవనంలో మంగళవారం ట్రైనింగ్ తీసుకున్నటువంటి మాస్టర్ ట్రైనర్ ఆధ్వర్యంలో యోగ క్లాసులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీఓ సి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ ఆరోగ్యకరమైన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని వారి జీవితంలో వెలుగులు నిప్పుకోవాలని మండల ప్రజానీకానికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిబ్బంది, ప్రజలు హాజరై ఎంతో ఉత్సాహంగా యోగాసనాలు వేయడం జరిగింది.



## మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం తనిఖీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహిస్తున్న మహిళ ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని చిత్తూరు డిఆర్‌డిఏ పీడీ శ్రీదేవి తనిఖీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చేతివృత్తులు నేర్చుకోవడం వలన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. ఈ టైలరింగ్‌ను శ్రద్ధతో నేర్చుకోవాలన్నారు. కొత్తడిజైన్ నేర్చుకోవాలన్నారు. టైలరింగ్ శిక్షణ ద్వారా వారు కుట్టిన డ్రెస్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విద్యావతి, ఏపీఎం కవిత పాల్గొన్నారు.



## డైట్ ఆవరణలో శాప్ సమ్మర్ కోచింగ్ క్యాంప్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ ఆవరణలో క్రీడాకారులకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులో వైఎస్‌ఆర్ సీపీ యువ నాయకుడు తౌకిర్ ఖాన్ మంగళవారం ఉదయం పలు క్రీడ పోటీలను ప్రారంభించారు. వాలీబాల్ రన్నింగ్ షాట్ పుట్ వివిధ రకాల క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పాటు క్రీడలను రాణించాలని అందుకే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. సుమారు వంద మంది విద్యార్థులకు భోజనాలు టీ షర్టు పంపిణీ చేశారు. కార్యక్రమంలో, రఫీ ముస్తక్,సమీర్, యువకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## బొలేరో వాహనం బోల్తా... ఐదుగురికి గాయాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** బొలేరో వాహనం బోల్తా పడి 5 మందికి గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది వివరా ల్లోకి వెళితే మాలురికి చెందిన కృష్ణప్ప కుమారుడు హరీష్(25) మౌటప్ప కుమా రుడు దాము(56) వెంకటేశప్ప కుమారుడు శివ(31) సీనప్ప కుమారుడు రవి(32) శంకరప్పకుమారుడు శబరీష్(28)లు బోయకొండ గంగమ్మ దర్శనానికి వెళ్లి తిరిగి మాలూరుకు వెళుతుండగా మార్గ మధ్యంలో సోనేపల్లి వద్ద బొలెరో వాహనం బోల్తా పడింది స్థానికులు గమనించి108 సమాచారం అందించగా క్షతగాత్రులను ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కితరలించారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్న దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## బాబూలాల్‌కి వైయస్సార్ పార్టీ నాయకులు నివాళులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పూసల వీధి వైఎస్ఆర్సీపీ కార్యకర్త బాబులాల్ అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, షేక్ ఘోర, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్ మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, శివ యాదవ్, ఎంఆర్ మురళి యాదవ్, రామచంద్ర రెడ్డి, సుమతి, షేక్ ఫజల్, సయ్యద్, సయ్యద్ ఆరిఫ్,షేక్ అస్లం,షేక్ గౌస్ భాష, షేక్ బాబాజీ, ఎండి ఫిరోజ్, షేక్ గఫూర్ బాయ్,షేక్ జిలాన్ భాయ్, బుగ్గ హరి, షేక్ జుమ్లేషాలు సంతాపం తెలియజేశారు.



## జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వం కిట్లు పంపిణీ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఇంచార్జి వినుత కోట ఆదేశాలు మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లును తొట్టంబేడు మండలం శివనాథపాలెం పంచాయతీ నందు స్వయంగా వెళ్లి జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దినేష్, లక్ష్మణ్, మనీ, పేట చిరంజీవి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఈ విద్యా సంవత్సరం నుండి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలగా మార్పు

**మే 28 నుండి అడ్మిషన్లు**
**జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎస్.మూర్తి**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రామకుప్పం మండలం, విజలాపురం గ్రామంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలగా మార్పు చేయడం జరిగిందని జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి ఎస్.మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రామకుప్పం మండలం, విజలాపురం గ్రామం నందు ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఈ విద్య సంవత్సరం 2025 - 2026 నుండి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలగా మార్పు చేయడం జరిగిందన్నారు. రామకుప్పం మండలం, విజలాపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 2025 - 2026 ఈ విద్యా సంవత్సరామనకు నేటి మే 28 నుండి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల విజలాపురం నందు 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు బాలికలకు మాత్రమే అడ్మిషన్లు తీసుకుంటామన్నారు. కుప్పం నియోజకవర్గం పరిధిలో, జిల్లాలో ఉన్న గిరిజన బాలికలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని చూచించారు. గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను గిరిజన ఆశ్రమ పాఠశాలగా మార్పు గురించి గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు గిరిజన గ్రామాలలో గిరిజన ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు గిరిజన బాలికలఆశ్రమ పాఠశాలలో చేర్పించడానికి సహకరించాలన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో చేరడానికి సంబంధించి ఏమైనా సందేహాలు ఉన్నచో, పూర్తి వివరాలు కోసం ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్(హెచ్‌యం) వెంకటేశ్వర్ బాబును 95028 06425 లేదా జిల్లా గిరిజనసంక్షేమ, సాధికారత అధికారి ఎస్.మూర్తి 94411 40202 - 94909 57021 పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు ఫోన్ ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభం



**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండలం చిట్టేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కోట ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన యోగ విశేషతను గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది లకు, యోగ రోజు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలు తెలియజేశారు. ప్రపంచ దేశాలలో యోగా యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఈటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు ఏం పోలయ్య, అల్లాబక్షు, జీవన్ కుమార్, రేవతి, కేశవరం, చిట్టేడు, గూడలి-2, ఊనుగుంటపాలెం సచివాలయాల సిబ్బంది, ఎన్ ఆర్ జి ఎస్, ఐసిడిఎస్ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించిన అధికారులు



**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడు మండలం నిడిగుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని వల్లమేడు గ్రామస్తులు తాగునీటి సమస్య కోసం అధికారులకు మొర పెట్టుకోవడం జరిగింది. తాగునీటి సమస్యపై స్పందించిన ఎంపీడీఓ శ్రీనివాసులు, వాకాడు తహసీల్దార్ రామయ్య ఆర్డబ్ల్యూఎస్ అధికారినిణితో, వారి సిబ్బందితో సమస్య పరిష్కారం చేశారు. ఈఓపిఆర్‌డి, పంచాయతీ సెక్రెటరీతో కలిసి పూడిరాయి దొరువులో వాటర్ బోర్ పాయింట్, నూతనంగా వేసే బోర్ పాయింట్‌ను స్వయంగా పరిశీలించి ఇకపై ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.



# మహానాడులో చిట్టమూరు తెలుగు తమ్ముళ్లు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** కడప గొల్లపూడిలో మంగళ,బుధ, గురు వారాల్లో జరిగే మూడు రోజుల మహానాడు కార్యక్రమానికి గూడూరు నియోజకవర్గం చిట్టమూరు మండలం నుంచి తెదేపా శ్రేణులు భారీగా తరలివెళ్లారు. గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సారథ్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు రైతు అధికార ప్రతినిధి, ఈశ్వరవాక పంచాయితీ సీనియర్ నాయకులు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నేతలు, కార్యకర్తలు పలువురు తరలివెళ్లారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తూ ఏర్పడిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే చారిత్రాత్మక విజయాన్ని అందుకుని అధికారంలోకి రావటం విశేషమన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ లు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తూ తిరుగులేని శక్తిగా మార్చారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు శ్రమిస్తున్నారన్నారని మారంరెడ్డి జనార్దన్ రెడ్డి మేజర్‌న్యూస్‌కు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు కాపులూరు చెంచు రామయ్య ఆచారి, తెలుగుయువత మండల అధ్యక్షులు దొడ్డగ వెంకటరమణయ్య, బసవనూరు వెంకటేశ్వర్లు, నాగార్జున ఉన్నారు.



# జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా జేసీ శుభం బన్సల్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా జాయింట్ కలెక్టర్ వర్చువల్ విధానంలో నేషనల్ హైవే పీడీలు, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించి భూసేకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సేకరణ పెండింగ్, రోడ్లు పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవేలు తిరుపతి- తిరుత్తణి, సి. మల్లవరం - రేణిగుంట, నాయుడుపేట- తిరుపతి, పీలేరు - కాలూరు, రేణిగుంట- కడప లైన్ల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే రైల్వే ఓవర్ బ్రిడ్జిలు తిరుపతి, ఏర్పేడు పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఆరులైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై వరకు 4 లేన్ల రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యతతో పనులు పూర్తి కావాలన్నారు. రేణిగుంట, తిరుచానూరు రైల్వేలైన్‌లో భాగంగా భూ సేకరణకు సంబంధించిన పనులును సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ఆర్ అండ్‌బి, ఎస్ఈ మధుసూదన్ రావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు నేషనల్ హైవే పిడిలు చెన్నై నెల్లూరు తిరుపతి రవీంద్రరావు, వెంకటేశ్వర్లు, వెంకట చలపతి,నేషనల్ హైవే కాంట్రాక్టర్లు,జి సెక్షన్ పర్యవేక్షకులు, సంబంధిత మండలాల తాసిల్దారు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, పాడి పేట విలేజ్ హెల్త్ క్లినిక్‌ను స్టేట్ అడిషనల్ డైరక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. క్లినిక్ లో గల పలు రికార్డులు పరిశీలించారు. తరువాత ఆ ప్రాంతములో ఉన్న గర్భిణి స్త్రీలకు జనని మిత్ర యాప్ గురించి వివరించారు. వారు ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, వారి పర్యవేక్షణను సులభతరం చేయడానికి ప్రభుత్వం జననీమిత్ర తయాప్‌ను పరిచయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా మహిళల ఆరోగ్య పరిస్థితులపై అత్యంత శీఘ్ర నిరంతర పర్యవేక్షణ చేపడుతుందని తెలిపారు. ఈ యాప్, సాంకేతికత ఆధారంగా, గర్భిణీలఆరోగ్యాన్ని, ఆహారపు పోషక విలువలను, వైద్య పరీక్షలు, మందుల నియమాలు, అలాగే ఇతర ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే ఈ యాప్ గర్భిణీ మహిళలలో రక్తహీనత వంటి సాధారణ సమస్యలను ముందుగానే గుర్తించి, నివారణ చర్యలు సూచిస్తుందన్నారు. అలాగే గర్భిణి ఆరోగ్యానికి అనువుగా ఉండే ఆహారపు సూచనలు వాటి పౌష్టిక విలువలను యాప్ అందిస్తుందని సమస్యలను ముందుగానే గుర్తించడం గర్భిణీ మహిళల ఆరోగ్య సమస్యలను, వాటి ప్రభావాలను ముందుగానే గుర్తించి, వైద్య సలహాలను అందించటం ఈ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని కనుక ప్రతి గర్భిణి స్త్రీ కూడా వారి వద్ద గల స్మార్ట్ ఫోన్‌లో యాప్‌ను ఇనస్టాల్ చేసికొని యాప్ లో గల వివరాలను సమాచార మును పొందు పరచాలన్నారు. కార్యక్రమంలో డి పిఎమ్ఓ డాక్టర్ శ్రీనివాసరావ్, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ మురళి కృష్ణ, డిఐఓ ఇంచార్జ్ డాక్టర్ ఛత్ర ప్రకాష్ రెడ్డి, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఉదయశ్రీ, ఎస్ఓ నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.





# త్వరలో కుప్పం డిపోకు ఎలక్ట్రికల్ బస్సులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం ప్రజల సౌకర్యార్థం త్వరలో విద్యుత్ ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్టు కడ పీడీ వికాస్ మర్మాత్ పేర్కొన్నారు. మంగళవారం కుప్పం డిపోను కడా పీడీ, ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు, ఈడీ చంగల్ రెడ్డి, అప్పల రాజులు సందర్శించడం జరిగింది. వారు మాట్లాడుతూ త్వరలో కుప్పం డిపోకు ఎలక్ట్రికల్ బస్సులును సీఎం ఆదేశాలతో ప్రవేశపెడుతున్నట్లు తెలియజేసారు.

సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఏపీఎస్ ఆర్టీసీని ప్రక్షాళన చేస్తున్నట్టు తెలిపారు. కుప్పం డిపోను రాష్ట్రంలోనే ఆదర్శ డిపోగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆర్టీసీ ఎండీ మాట్లాడుతూ ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా మాట్లాడి వారికి మెరుగైన రవాణా సదుపాయం కల్పించాలని సిబ్బందికి తెలియజేసినారు. ఉద్యోగులకు రావలసిన బకాయిలు చెల్లించుటకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపినారు. దగ్గరలో కుప్పం డిపోను మోడ్రన్ డిపోగా నిర్మిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎండి ద్వారకాతిరుమలరావు, ఇడి చంగల్ రెడ్డి, అప్పలరాజు, డిపో సంయుక్త కార్యదర్శి మునేప్ప, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.



# బాట గంగమ్మ సేవలో తిరుపతి మేయర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల పాపవినాశనం సమీపంలో ఉన్న బాట గంగమ్మ జాతర మహెూత్సవము ఘనంగా నిర్వహించారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పాల్గొని అమ్మవారికి మంగళవారం ఉదయం సారె అందజేశారు. అనంతరం అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. తితిదే మాజీ హిందూధర్మ ప్రచార పరిషత్ సభ్యులు పెంచలయ్య తిరుమల స్థానికులు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దర్శనం ఏర్పాటుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు.



# తిరుమలలో మానవ-వన్యప్రాణి ఘర్షణల నివారణ చర్యలపై సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని అలిపిరి మెట్లమార్గం ఘాట్ రోడ్డుల వద్ద ఇటీవల కాలంలో వన్యమృగాలు, ముఖ్యంగా చిరుతపులుల కదలికలు పెరిగిన నేపథ్యంలో మానవ-వన్యప్రాణి ఘర్షణల నివారణ చర్యలపై మంగళవారం గోకులం సమావేశ మందిరంలో ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం జరిగింది. టీటీడీ ఈఓ జే.శ్యామలరావు (వర్చువల్), అదనపు ఈఓ వెంకయ్య చౌదరితో కూడి ఈ సమావేశాన్ని టీటీడీ అటవీ శాఖ, అటవీ శాఖ, వివిధ విభాగాల అధికారులతో నిర్వహించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు...** అలిపిరి మెట్ల మార్గంలో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది కేటాయింపు.ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ ద్వారా చెత్తను తొలగించేందుకు చర్యలు. టీటీడీ అటవీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆరోగ్య, విజిలెన్స్ శాఖలతో కలిసి అటవీ శాఖ సమన్వయంతో నడకమార్గంపై నిరంతర జాయింట్ డ్రైవ్ నిర్వహణ.మానవ-వన్యప్రాణి ఘర్షణ నివారణకు తక్షణ, దీర్ఘకాలిక చర్యల రూపకల్పనలో అటవీ శాఖల సహకారం.అలిపిరి మార్గాన్ని "చిరుత రహిత ప్రాంతంగా" మార్చేందుకు కెమెరా ట్రాపులు, స్మార్ట్ స్టిక్స్, బయో ఫెసన్సింగులు, నెట్ గన్స్, హై ఫ్లాష్ టార్చులు, పెప్పర్ స్ప్రేలు తదితర రక్షణ పరికరాల వినియోగం.నిషేధిత ఆహార పదార్థాల అమ్మకంపై దుకాణదారులకు ఆంక్షలు, అవగాహన కల్పించడం.అలిపిరి మెట్ల మార్గంలో 2.5 కిలోమీటర్ల పొడవు ఉన్న ఏడవ మైలు నుండి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం వరకు పటిష్ట భద్రత కల్పన, నిఘాపై ప్రత్యేక దృష్టి.ప్రతి నెల మానవ-వన్యప్రాణి ఘర్షణలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళికల పురోగతిని సమీక్షించడం. ఈ సమావేశంలో వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీనియర్ సైంటిస్ట్ డా. రమేష్ కృష్ణమూర్తి, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, డి.ఎఫ్.ఓ వివేక్ ఆనంద్, టీటీడీ డీసీఎఫ్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు సోమన్నారాయణ, వెంకటేశ్వరులు, ఆరోగ్య అధికారి డా. మధుసూదన్, వీజీవో సురేంద్ర, అలిపిరి ఏవీఎస్ఓ రమేష్ కృష్ణన్ పాల్గొన్నారు.



## గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన టీటీడీ ఈఓ

### మే 29న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 2 నుండి జూన్ 10వ తేదీ వరకు జరుగనున్న



నేపథ్యంలో పోస్టర్‌ను టిటిడి ఈఓ జె.శ్యామల రావు ఆవిష్కరించారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో మంగళవారం ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు. టిటిడీ ఈఓ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో శ్రీగోవిందరాజ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఆలయంలో చలువ పందిళ్లు, వైట్ పెయింట్, ఆకట్టుకునేలా రంగోలీలు, విద్యుత్ అలంకరణలు, పెయింటింగ్స్, పుష్పలంకరణలు తదితర ఏర్పాట్లు చేపట్టాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు జరుగనున్న వాహనసేవలకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జూన్ 01వ తేదీ సాయంత్రం 5.30 గం.ల నుండి 8.00 గం.ల వరకు అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 02వ తేదీ ఉదయం 07.02 నుండి 07.20 గం.ల వరకు మిథున లగ్నంలో ధ్వజారోహ ణము జరుగనుంది. రాత్రి 07 గం.లకు పెద్ద శేష వాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు. 3న ఉ. చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం, 4న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపు పందిరి వాహనం, 5న ఉ. కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 6న ఉ. మోహినీ అవతారం, రాత్రి గరుడ వాహనం, 7న ఉ. హనుమంత వాహనం, రాత్రి గజవాహనం, 8న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 9న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 10న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం నిర్వహిస్తారన్నారు.

టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో ముని కృష్ణారెడ్డి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి నోట్‌బుక్‌లను మార్కెట్లోకి విడుదల చేసిన కలెక్టర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** లేపాక్షి నంది నోట్ బుక్‌లను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా మంగళవారం మార్కెట్లోకి విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వము వినూత్న పద్ధతిలో ఖచ్చితమైన పేజీలతో సరసమైన ధరలకు విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా లేపాక్షి నంది నోట్ బుక్స్‌ను సరసమైన ధరలకు అందించడం జరుగుతోందని చెప్పారు. ఏపీ టీపీసీ లిమిటెడ్ వారిచే ఈ నోట్ బుక్ లను మార్కెట్లోకి విడుదల చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఈ నోట్ పుస్తకాలను తక్కువ ధరలతో అందించడం జరుగుతుందన్నారు. అనంతరం లేపాక్షి నంది నోట్ బుక్స్ డిస్ట్రిబ్యూటర్ కే జ్ఞాన శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతియటా రాష్ట్ర ప్రభుత్వం వారిచే లేపాక్షి నంది నోట్ బుక్స్ లను విద్యార్థులకు సరసమైన ధరలకు అందించడం జరుగుతోందని చెప్పారు. నాణ్యతతో కూడిన పేజీలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు అత్యధిక డిస్కౌంట్ను కూడా ఇస్తామని చెప్పారు. రెడ్ లైసెన్స్ కలిగిన బుక్ స్టాల్ యజమానులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధిక డిస్కౌంట్ ఇస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9505199855, 9963484962 నెంబర్లలో సంప్రదించవచ్చునని జ్ఞాన శేఖర్ రెడ్డి తెలిపారు.



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ



వైభవం తీసుకు వద్దామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. తిరుపతి రూరల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎంపికైన నూతన కార్యవర్గంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోనే పోరాట పటిమతో పుట్టిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయే అన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలని, జగనన్న స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలన్నారు. ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజల్లో ఎండగట్టడానికి నిరంతరం కష్టపడి పనిచేయాలని అన్నారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు పోరాటం తప్ప వేరే మార్గం లేదన్నారు. అధికార పార్టీ నేతలు గ్రామ స్థాయిలో చేస్తున్న అవినీతి, అరాచకాలు, అవినీతి, అక్రమాలను ప్రజల ముందు పెట్టడానికి మీడియా, సోషల్ మీడియాను విరివిగా వాడుకోవాలన్నారు. తిరుపతి రూరల్ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపాటి మునీశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఎవ్వరికి ఏలాంటి కష్టం వచ్చినా అందరూ ఒకటై అండగా నిలబడతామని చెప్పారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతమైతే మండల స్థాయిలో పార్టీ జోరుగా పుంజుకుంటుందన్నారు.

కేంద్రపార్టీ కార్యాలయం నుంచి ఏ కార్యక్రమం చేయాలన్నా ఒక్కొక్క పంచాయతీ నుంచి ఐదుగురు నాయకులు హాజరైతే వందల మంది రోడ్డు పైకి వచ్చినట్లవుతుందని, పార్టీ కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఎన్ని పనులు వున్నప్పటికీ ఒక గంట సమయం కేటాయించి తప్పక హాజరు కావాలని సూచించారు. అంతకు ముందు రాష్ట్ర పార్టీ నాయకులు చిలమంద మునిక్రిష్ణ, తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విదుదల మాదవరెడ్డి, చెంచుమోహన్ యాదవ్ , దామినేటి కేశవులు మాట్లాడుతూ పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా వున్నారని, వారిని నడిపించే నాయకత్వం బలోపేతం చేయడానికే ఈ కమిటీలు వేయడం జరిగిందన్నారు. చంద్రగిరి నియోజక వర్గం పార్టీ సమన్వకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవులకు వన్నెతెచ్చేలా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి లో పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వం తీసుకునే ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలను అవగతం చేసుకుని ప్రతి పల్లెలో చర్చకు తీసుకురావాలన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది గడిచిన సందర్భంగా ప్రతి పల్లెలో నిరసన కార్యక్రమాలు చేసి, ప్రజలను ఏ విధంగా ఈ ప్రభుత్వం వంచించిందో అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో కొత్తగా నియమితులైన మండల పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటను కాపాడండి

**పెళ్లకూరు మేజర్ న్యూస్:** నీట మునిగిన పంట పొలాలను కాపాడండి అంటూ బంగారమ్మపేట గ్రామానికి చెందిన రైతులు బోరున విలపించారు. మండలంలోని బంగారమ్మ పేట గ్రామం నందు ఏడాకారు సీసన్ నందు వేసిన 20ఎకరాల పంటను అప్పుడే వరి పైరు మొలకెత్తుతున్న సమయంలో దొరవారిసత్రం మండలం వేణుంబాక చెరువు



నీళ్లు పంట పొలాలపై వదిలేయడంతో సుమారు 20 ఎకరాల పైగా పంట నీట మునిగిందని రైతులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు తగు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.



## అటవీ భూముల్లో సిలికా తరలింపులు వెంటనే ఆపాలి

### కొండూరు గ్రామస్తులు వినతి

**వాకాడు, మేజర్‌న్యూస్:**



తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని కొండూరు గ్రామపంచాయతీలో దళితవాడకు పక్కనే ప్రభుత్వ భూమితో పాటు ఫారెస్ట్ భూమి కూడా ఉంది. ఈ భూమిలో సిలికా ఉండటంతో రాత్రికి రాత్రి తరలించేందుకు పదికి పైగా ట్రిప్పర్లను ఏర్పాటు చేశారు. ఇది దళితవాడకు 100 మీటర్ల దూరంలోనే ఉంది. ఇక్కడ సిలికా తరలింపు చేపడితే భూగర్భ జలాలు అడుగంటి తాగినటి సమస్య ఏర్పడే అవకాశం ఉంది. అదేవిధంగా భారీ టిప్పర్లతో గ్రామం మీదుగా సిలికా తరలింపులు చేపడితే గ్రామీణ రోడ్ల దెబ్బతినడమే కాకుండా రాత్రి వేళలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంది. కావున అధికారులు స్పందించి వెంటనే సిలికా తరలింపులను నిలుపుదల చేయాలని గ్రామస్తులు వాపోతున్నారు.



## పార్టీకి భూరి విరాళం ప్రకటించిన కొండేపాటి

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా సీనియర్ నాయకులు కొండేపాటి గంగాప్రసాద్ పార్టీకి విరాళం ప్రకటించారు. మంగళవారం మహానాడు ప్రారంభం సందర్భంగా గంగాప్రసాద్ రూ.50 లక్షలు విరాళం ప్రకటించినట్లు మండల పార్టీ పేర్కొంది. గూడూరు డివిజన్‌లో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న గంగాప్రసాద్ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా కార్యకర్తలకు తానున్నానంటూ పెద్ద దిక్కుగా వ్యవహరిస్తూ వచ్చారు.



## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం :ఎంపీడీఓ

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని చిట్టమూరు ఎంపీడీఓ మనోహర్ గౌడ్ పేర్కొన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో మండలంలో మంగళవారం యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని మల్లాం, మొలకలపూడి, అరవపాలెం, గుణపాడు 4 కస్టర్ల పరిధిలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాస్టర్ అఫ్ ట్రైనర్స్ శంకర్, ఆనంద్, చైతన్య కుమార్, ఎల్లయ్యలు యోగాసన సాధనపై శిక్షణనిచ్చారు. యోగాను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్న ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆరోగ్యమే మహాభాగ్యమని యోగాతో ఆ భాగ్యం సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువత, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మంగళవారం అమావాస్యను పురస్కరించుకుని స్థానిక అలిపిరి వద్ద "శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకా చారి సురేష్ మాట్లాడుతూ అమావాస్య రోజు చాలా విశేషమైన దినమని, ఈ రోజున సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ద్వారా స్వర్గస్తులైన పితృదేవతలకు శాంతి చేకూరడంతో పాటు, పుణ్యం కలుగుతుందన్నారు. కావున దాతలు ముందుకు వచ్చి వారికి తోచిన విరాళాన్ని అందించి దైవ కృపకు అలాగే పితృదేవతల సంతృప్తికి వారి ఆశీర్వాదానికి మీతో పాటు మీ కుటుంబ సభ్యులు పాత్రులు కావాలని కోరారు. విరాళాలు అందజేయువారు 9000469989 నెంబర్‌కు ఫోన్ పే ద్వారా కానీ, గూగుల్ పే ద్వారా కానీ పంపవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు పైనెంబర్‌ను(శాంతస్ఫూర్తి సేవా ఫౌండేషన్) సంప్రదించాల్సిందిగా సురేష్ కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆయనతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అవసరాలను బట్టి ఎప్పుడైనా లోన్ తీసుకోవచ్చు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** డ్వాక్రా సంఘం సభ్యులు అవసరాన్ని బట్టి ఎప్పటికైనా లోన్ తీసుకోవచ్చని డిఆర్డిఏ పిడి శ్రీదేవి అన్నారు. కార్వేటినగరం పంచాయతీలో డ్వాక్రా సంఘం మహిళలతో ఆమె మాట్లాడుతూ సంఘ సభ్యులకు ఎప్పుడు కావాలన్నా అప్పుడు లోన్లు పెట్టి నగదును తీసుకొని వ్యాపారం చేసుకోవచ్చని వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగవచ్చు అన్నారు. పిఎంఈజిపి కింద, లక్పత్ వ్యాపారం చేసుకునేవారు రుణం తీసుకోవచ్చున్నారు. అనంతరం ఇండియన్ బ్యాంక్ వెళ్లి మహిళలకు ఎటువంటి లోన్లు ఇస్తున్నారన్న అంశాన్ని సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కవిత సంఘమిత్రాలు డ్వాక్రా సంఘం మహిళలు సిబ్బంది పాల్గొన్నారు.



## శివయ్య సేవలో సినీ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు తెలుగు సినీ సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారికి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి జ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.



## యోగతో మానసిక వికాసాన్ని పొందవచ్చు : ఎంపీడీఓ

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం మూడు సచివాలయలు మీజూరు పూలతోట కల్లూరు ఈ మూడు సచివాలయంలో గాను కల్లూరు సచివాలయం ను హెడ్ కోటర్‌గా నియమించారు జవరాల్ మోడల్ ఆఫీసర్ గా ఎంపీడీవో గోవర్ధన్ ను నోడల్ ఆఫీసర్ గా ఏపీవో ను ఉషారాణి నియమించారు వీరిద్దరిని ఎంఓటి గా ఇచ్చి వీరు టిఓటి యోగేంద్ర ట్రైనింగ్ ఇచ్చేదానికి నియమించారు టిఓటి నుండి గ్రామములో ఉన్న చిన్నపిల్లలకి గాని 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాలు పిల్లలగాను మరియు పెద్దవారికి గాని వారు యోగాంధ్ర ట్రైనింగ్ నియమించారు మానవ మనుగడలో భాగంగా మానసిక వికాసం పెంపొందించుకోవడానికి యోగ ఎంతో దోహదపడుతుందని ఎంపీడీవో గోవర్ధన్ అన్నారు. జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమంపై దొరవారిసత్రం మండలంలోని కల్లూరు సచివాలయంలో ముందుగా అధికార యంత్రాంగానికి, ప్రజలకు మంగళవారం తల్లంపాడు తనియాలి నెలబల్లి కల్లూరులలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక స్థిరత్వానికి యోగాను నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూ పాటించాలని అన్నారు. అప్పుడే మన ఆరోగ్యం మన అదుపులో ఉంటుందని ఆయన సూచించారు. ఈ యోగాకు వయోపరిమితి లేదని, బాలల దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు పాటించవచ్చని ఆయన అన్నారు. అలాగే మండల పరిధి కల్లూరు పూలతోట, మీజూరు సచివాలయాల స్థానిక అధికారులు ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా యోగ ఎంఎల్ హెచ్‌పిలు హాజరై యోగ ఏలా చేయాలనే విధానం ద్వారా పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఉషారాణి, పూలతోట మిజూరు కల్లూరు సచివాలయాల్లో ఉన్న పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.



## అల్లంపాడు, తూపిలిపాలెం బస్సులను కోటమ్మ గుడి మీదుగా నడపాలి

**కోట, మేజర్‌న్యూస్:** కోట ఆర్టీసీ బస్టాండ్ నుంచి అల్లంపాడు,తూపిలిపాలెం వెళ్లే బస్సులను వయా గ్రామ దేవత కోటమ్మ గుడి మీదుగా నడపాలని తిమ్మ నాయుడు పాలెం గ్రామ మాజీ సర్పంచ్ మూర్తిఆనంద్ కృష్ణ, తిరగాబత్తిన ప్రసాద్‌లు గ్రామస్తుల తరపున మంగళవారం వాకాడు డిపో మేనేజర్‌కు ఫోన్ ద్వారా కోరారు. వారు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఈ రెండు గ్రామాలకు వెళ్లే బస్సులు వయా కోటమ్మ దేవస్థానం మీదుగా తిమ్మన తిమ్మనాయుడుపాలెం ఎస్టీ కాలనీలో ప్రవేశించి గ్రామం మొత్తంలో తిరిగి హరిజనవా చేరుకొని అక్కడే నుండి పైగ్రామాలకు వెళ్లి గమ్యం చేరుకునేది తిరుగు ప్రయాణంలో సైతం వెళ్లిన రూట్‌లోనే మరలా వచ్చి కోటకు చేరుకునేది గూడూరు నెల్లూరు ప్రాంతాలకు వెళ్లేవారు కామ గ్రామంలోనే బస్సు ఎక్కి వెళ్లే సౌకర్యం ఉండింది అదేవిధంగా పైనుంచి వచ్చే వారు కూడా నేరుగా తమ గ్రామాల్లోనే ఇంటి వద్దనే దిగేవారు. కొంతకాలం ఈ బస్సులను నిలిపివేయడం జరిగింది. ప్రజల అభ్యర్థన మేరకు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ఆదేశాల ప్రకారం ఆర్టిసి వారు మరల ఈ బస్సులను పున ప్రారంభించారు. అయితే కోట నుండి కోట చెరువు ప్రాంతంలో వేయబడిన రూట్లో ప్రస్తుతం ఈ బస్సులు వెళ్లడం వలన తిమ్మనాయుడు పాలెం గ్రామంలోని ఎస్టీ కాలనీ గ్రామవాసులు బస్సు పునరుద్ధరించి కూడా ప్రయో జనంలేదని తమకు అందుబాటులో లేని బస్సు వ్యర్థమని వారు వాపోతున్నారు ఇందును గురించి గ్రామస్తులు తరపున మాజీ సర్పంచి మూర్తి ఆనంద్ డిపో మేనేజర్‌కు పరిస్థితులను విన్నవించారు. పై రెండు బస్సులను రూట్ మార్చి గ్రామంలో వచ్చే విధంగా చూడాలని వారు కోరారు.



## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం వంతులు అవుతారని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి మంగళవారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం అన్నారు. ఇందులో భాగంగా స్థానిక ఇందిర కూడలి నుంచి ఎంబిటి రోడ్డు మీదగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు సర్వరోగ నివారణగా యోగాను జీవితంలో ఓ భాగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బరాయుడు డాక్టర్ గౌరీ, టీడీపీ నేత సీవి రెడ్డి పాల్గొన్నారు.




## నేడు ఎస్వీయూలో ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:** మహానటుడు, తెలుగు సాంస్కృతిక దిగ్గజం, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మే 28వ తేదీని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు స్థానిక శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఈ సంస్మరణలో బాగమయింది .బుధవారం ఉదయం 11గంటలకు వర్సిటీలోని సెనేట్ హాల్ నందు ఒక సమావేశాన్ని నిర్వహిస్తుంది.ఈ ప్రభుత్వ కార్యక్రమాన్ని జరుపుకోవడానికి బోధన, బోధనేతర సిబ్బంది హాజరు కావాల్సిందిగా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పూతలపట్టు ఎర్రమన్ను గుట్టలో గుర్తు తెలియని లగేజీ ఆటో దర్శనం

**ఆటోలో ముఖ్యమైన పరికరాలు అపరహణ**
**మూడు రోజులుగా ఎర్రమన్ను గుట్టలో ఆటో**
**గుర్తు తెలియని ఆటోను పశువుల కాపలా దారులు గుర్తింపు**
**గుర్తు తెలియని దండుగులు ఆటో దొంగతనం చేశారని అనుమానం**
**ఆందోళనలో పశువులు పెంపకం దార్లు**

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పూతలపట్టు పోలీసులు పర్యవేక్షణ కరువైనందున గుర్తు తెలియని దొంగలు కొందరు దొంగతనం చేస్తున్నరని అనడానికి పూతలపట్టు మండలం పరిధిలోని పి.కొత్తకోట గ్రామ పంచాయతీ పరిధిలోని ఇండియన్ పెట్రోలు బంకు సమీపంలో ఎర్ర మన్ను గుట్టలో గత మూడు రోజులుగా ఒక నూతన గుర్తు తెలియని ఆటో దర్శనం ఇవ్వడమే నిదర్శనం. స్థానికులు, పశువులు కాపాలదరుల కథనం మేరకు ఒక గుర్తు తెలియని మూడు చక్రాలు లకేజీ ఆటో గత రోజులుగా మండలంలోని పి.కొత్తకోట గ్రామ పంచాయితీ పరిధిలో ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న ఎర్రమన్ను గుట్టలో ఏపీ 39 యుఎక్స్ 8807 నెంబరు గల మూడు చక్రాల లకేజీ ఆటోలో ఇంజను, మూడు టైర్లు, స్టీరింగ్, చీటు, బ్యాటిరీ, తదితర ప్రధానమైన పరికరాలును గుర్తు తెలియని దొంగలు అపరహణ చేసినట్లు స్థానికులు, పశువులు కాపాలదారులు వెల్లడించారు. గుర్తు తెలియని దొంగలు లకేజీ ఆటోను దొంగతనంగా తరలించి ప్రధాన మైన పరికరాలు తీసుకొని ఆటోమాత్రం వదిలి వెళ్లినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో పూతలపట్టు మండలంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ ,విద్యుత్ స్టాటర్లు, విద్యుత్ తీగలు,విద్యుత్ మోటార్లు,చెరుకు క్రషర్లు,ఆవులు, ట్రాక్టర్లు దొంతనాలు జరిగిన సంఘటలుఉన్నాయి.అయితే ఆటోను కూడా దొంగతనం చేసి అందులో ఉన్న ప్రధానమైన పరికరాలు ను తీసుకొని వెళ్లినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత జిల్లా పోలీసు శాఖ అధికార్లు స్పందించి దొంగతనానికి పాల్పడిన ఆటోపై సమగ్రమైన విచారణ జరిపి దొంగలను గుర్తించి తగు చర్యలు తీసుకొని పూతలపట్టు మండలంలో దొంగతనాలు అరికట్టాలని పలువురు స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





## మహానాడులో గూడూరు నాయకులతో ఎమ్మెల్యే



**గూడూరు, మేజర్‌న్యూస్:** మహానాడు సందర్భంగా గూడూరు నియోజకవర్గం నాయకులు ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్ ఆధర్యంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంగళవారం ప్రారంభమైన మొదటి రోజు కార్యక్రమాలకు ఉదయం పెద్ద సంఖ్యలో పలు వాహనాల్లో బయలు దేరి వెళ్లారు. మహానాడు వద్దకు చేరుకున్న నాయకులు తమ ఎంఎల్ఏతో కలసి వేదిక వద్దకు చేరుకున్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన గువ్వల

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లి లో శ్రీ లక్ష్మి శ్రీనివాస కళ్యాణం



మండపం ఎదురుగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, కాంట్రాక్టర్లు అధికారులను సూచించారు. దశాబ్దాల తరబడి రోడ్డుకు నోచుకోలేక సతమతమవుతున్న చుట్టుపక్కల గృహవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు పార్టీ నాయకులు పవన్, అర్జున్ రాయల్, కుమార్ రెడ్డి ఆయన వెంట ఉన్నారు.

## ఎన్ టి ఆర్ మెమోరియల్ ట్రస్ట్ రక్త నిధికి బ్లడ్ డొనేషన్

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో భాగంగా ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ రక్త నిధి కేంద్రానికి బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఏర్పాట్లుకు సహాయ సహకారాలు అందిస్తున్న తిరుపతి రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ వర్కింగ్ చేర్మెన్, తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి చినబాబుకు మెమెంటో



అందజేస్తున్న ఎన్‌టిఆర్ ట్రస్ట్ సిఈఓ, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి రాజేంద్ర.

## కాల్ చేసుకుని ఇస్తానని సెల్ ఫోన్‌తో జంప్

### పోలీసులు ఆశ్రయించిన బాధితుడు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** కాల్ చేసుకొని ఇస్తా అని సెల్ ఫోన్‌తో ఉడాయించిన మైనర్ బాలుడు  వివరాల్లోకెళ్తే పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదురుగా గల టూ వీలర్ వాటర్ వాష్ యజమాని సునీల్ వద్ద మంగళవారం  గుర్తు తెలియని వ్యక్తి కాల్ చేసుకుని ఇస్తానని సునీల్ ను సెల్ఫోన్ అడిగాడు గుర్తు తెలియని వ్యక్తికి సెల్ఫోన్ ఇచ్చాడు. ఆ వ్యక్తిసెల్ ఫోన్‌లో మాట్లాడినట్టు నటించి సెల్ ఫోన్‌తో ఉడయించాడుబాధితుడు సునీల్ పోలీసులను ఆశ్రయించాడు ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## జమీందారీ వంశస్తులచే గంగమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో



నడివీధి గంగమ్మ జాతర సందర్భంగా తుంబకుప్పం జమిందారీ వంశస్థులు ఆర్.ఎన్.జ్యోతినాథ్,  ఆర్.ఎన్.నాగేంద్ర బాబు, ఆర్.ఎన్.మురళీమోహన్‌ల చేతుల మీదుగా మంగళవారం గంగమ్మకు సమర్పించారు. మొదట జమీందారీ కుటుంబీకుల స్వగృహం నుండి ఊరేగింపుగా బయలుదేరి గ్రామ ఆచారం ప్రకారం అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి,తొలి పూజను నిర్వహించారు. అనంతరం కుమ్మరి వంశస్థులు అమ్మవారికి కళ్యాణం, అభిషేకాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.తుంబకుప్పం గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగ జాతర వైభవంగా నిర్వహించడం జరుగుతోంది.

## మహానాడులో పాల్గొన్న పూతలపట్టు ఎమ్మెల్యే

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహిస్తున్న వార్షిక మహానాడు కార్యక్రమానికి పూతలపట్టు శాసన సభ్యులు మురళీమోహన్   హాజరయ్యారు. పార్టీ నాయకత్వం పిలుపు మేరకు ఆయన మహానాడు వేదికను సందర్శించి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై జరుగుతున్న చర్చల్లో మురళి మోహన్ పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా



తరలివచ్చిన పార్టీ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి మురళీమోహన్ సమావేశాల్లో పాల్గొనడం ద్వారా పూతలపట్టు నియోజకవర్గం తరపున తన మద్దతును వ్యక్తం చేశారు.

## వికృతిమాల స్మశానం వాటికలో బోరు

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట



సుధీర్ రెడ్డి చొరవతో వికృతమాల హరిజనవాడ శ్మశాన వాటికలో బోరు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు హేమాక్షి రాయల్, ఎక్స్ ఎంపిటిసి చలపతి, ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, గిరి,ప్రకాష్, వెంకటాద్రి, శ్రీనివాసులు, టిడిపి  కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5 కోట్ల మందితో యోగా ఉద్యమం యోగాంధ్ర లక్ష్యం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతిజిల్లా సూళ్ళూరుపేట పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వం ఆదేశాల మేరకు సూళ్ళూరుపేట పట్టణంలో చేపట్టన యోగాంధ్ర కార్యక్రమాలు పురపాలక సంఘం కార్యాలయం, బాపూజీ కాలనీ, సచివాలయం, గాండ్ల విధి సచివాలయం, కార్యాలయంలో మాస్టర్ ట్రైనర్లు పాల్గొని యోగాపై అవగాహన పెంపొందించుటకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. సూళ్ళూరుపేట మునిసిపల్ కమిషనర్. కె.చిన్నయ్య, మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని అందించే ఒక ప్రాచీన వ్యాయామం మరియు సాధన. ఇది మన శరీరానికి వశ్యత, బలం, సమతుల్యతను ఇస్తుంది. అలాగే మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. యోగా మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. యోగాను సాధనగా కాక, జీవన శైలిగా ప్రజలలోకి తీసుకెళ్లే దిశగా అందరూ



కృషిచేయాలి అని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరూ యోగా దినోత్సవంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది. తదితరులు పాల్గోన్నారు.

## మహానాడులో శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకులు సందడి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు ప్రకారం శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు కడపలో మూడు రోజులు పాటు నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి విచ్చేసి సందడి చేయడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఆయన మాట్లాడుతూ.. కనీవిని ఎరుగని రీతిలో కడప గడ్డమీద తెలుగుదేశం జెండా రెపరెపలాడడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి పట్టణం నుండి స్వచ్ఛందంగా మహానాడుకు తరలి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, గాదిపాకుల గోపి, బాలాజీ రెడ్డి, ఖాదర్, మహిళా నాయకులు రేణుకాదేవి, కృష్ణవేణి, కుమారి తదితరులు పాల్గొన్నారు. ఏర్పేడు మండలం నుండి ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షులు పి నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు మహానాడుకు ఆధార్ కార్డు జరిగిందని తెలిపారు.

## మహానాడులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి యాదవ్


**తిరుపతి, మేజర్‌న్యూస్:** కడపలో మూడు రోజులపాటు జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి తిరుపతికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుష్పవతి యాదవ్‌తో పాటు  ఆమె అనుచరులు మంగళవారం భారీగా కడప కొత్తరలి వెళ్లారు. పుష్పావతియాదవ్ మాట్లాడుతూ మహానాడుకు వస్తున్న  తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతినిధులతో పాటు భారీగా తరలివస్తున్న జనంతో చూస్తుంటే మరో 20ఏళ్లు తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని, ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందాన్ని వెళ్ళబుచుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూ రి భాస్కర్  యాదవ్, కార్జాలపు బాలాజీ నాయుడు,  కెవి రమణ, యూనిట్ ఇంచార్జ్ ప్రకాష్ యశోద వైష్ణవి నారాయణ విశ్వనాథ్ పాల్గొన్నారు.



## మహానాడులో శ్రీకాళహస్తి తెలుగు తమ్ముళ్ళ రక్తదానం

### గాలి చలపతి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుజాతి ఐక్యతకు పాటు బడుతూ, తెలుగోడి సత్తాను ప్రపంచానికి తెలియజేసేందుకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ యన్టీఆర్ ప్రారంభించిన మహానాడు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్ళు తమ సేవాభావం చూపించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు పేర్కొన్నారు. వైయస్సార్ కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో యన్టీఆర్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు పేట బాలాజీ రెడ్డి, మునిరాజా యాదవ్. కొల్లంగుంట మణిలు రక్తదానం చేసి తమ సేవానిరతిని చాటుకున్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు ఎన్టీఆర్ ట్రస్ట్ సిఈఓ, రిటైర్డ్ డిజిపి రాజేంద్రప్రసాద్ చేతులు మీదుగా ప్రశంసాపత్రం అందజేశారు. తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచింది తెలుగుదేశం పార్టీ ఒక్కటే అని, తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు కార్యక్రమం తెలుగుజాతి ఐక్యతా వేదిక అని రాజేంద్రప్రసాద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తిరుపతి పార్లమెంటు నాయకులు యం.యస్.రెడ్డి, భాస్కర్, కోట చంద్రశేఖర్, రాఘవులు, కృష్ణమూర్తి, మణికంఠ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమం జూన్ 15న 5000 మందితో తిరుమలలో నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతి మండలానికి నలుగురు మాస్టర్ ట్రైనర్ లను ఏర్పాటు చేశామని వారు ఒక్కొక్కరు 200 మందికి ట్రైనింగ్ ఇచ్చి ప్రతి మండలంలో, గ్రామంలోని ప్రతి పౌరుడికి యోగాపై అవగాహన కలిగేలా చూస్తున్నామని. సుమారు జిల్లాలో 10 లక్షల మంది యోగా లో ప్రావీణ్యం పొందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖ పట్టణంలో దేశ ప్రధానమంత్రి హాజరు కానున్న కార్యక్రమానికి కూడా తిరుపతి జిల్లా నుండి యోగాలో శిక్షణ తీసుకున్న వారిని పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి యోగాపై అవగాహన కలిగేలా అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతట చేపడుతామని తెలిపారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో సుమారు ఐదు లక్షల మందితో యోగా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. మునిసిపల్, మండల, గ్రామ స్థాయిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ యోగాంధ్ర యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలిపి అందరికీ యోగా పట్ల అవగాహన కల్పించేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. నెల రోజుల పాటు పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందిరా మైదానం, వినాయక సాగర్‌లో ప్రతి రోజు ఉదయం శిక్షకులచే యోగా చేస్తున్నారని ప్రజలు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హసీమ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శాస్త్రోక్తంగా వేణుగోపాలుని చక్రస్నానం

(మొదటిపేజీ తరువాయి)

శ్రవణం నిర్వహించారు. అనంతరం రుక్మిణి సత్యభామ సమేతైన స్వామి వారు పల్లకిలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి స్నపన తిరుమంజనం, అనంతరం వేదమంత్రోచ్ఛా రణ నడుమ సుదర్శన చక్రాన్ని పుష్కరిలో స్నానమాచరింప చేశారు. భక్తులు అధిక సంఖ్యలో చక్ర స్నానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఈవో నాగరత్నం, ఏఈఓ రవి, సూపరింటెండెంట్ ముని శేఖర్, ఆలయ అధికారి సురేష్ కుమార్, కంకణ భట్టాచార్యులు తరుణ్ కుమార్, వేద పండితులు నారాయణ దాసరి, గోపాలచార్యులు, శబరి, రమేష్, ధన్వంతరి, ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.





### గంజాయి తరలిస్తున్న

# అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

శ్రీకాళహస్తి డిఎస్పి కె నరసింహమూర్తి, సిఐ నాగార్జున రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాలు మేరకు, అదనపు ఎస్పీ రవిమనోహార్ ఆచారి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి పర్యవేక్షణలో 26 సాయంత్రం సుమారు 06 గంటల సమయంలో శ్రీకాళహస్తి 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. నాగార్జున రెడ్డికి వచ్చిన గంజాయి రవాణా సమాచారం ఆధారంగా ముఠాను సోమవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఒరిస్సా రాష్ట్రం నుండి తమిళనాడు రాష్ట్రం అంబత్తూరు ప్రాంతానికి గంజాయి తరలిస్తున్న ముఠా సభ్యులు శ్రీకాళహస్తి ఎంజిఎం ఆసుపత్రి సర్కిల్ వద్ద, చెన్నై వెళ్ళే బస్ కోసం ఎదురు చూస్తుండగా వారిని పట్టుకున్నారు.

అరెస్టు చేసిన వారి వివరాలు. ఎం, మురళి వయసు 22. తండ్రి ముత్తుస్వామి, డోర్ నెం 17/2, సరస్వతి పాండురంగన్ వీధి, సోలాపూర్, అంబత్తూర్, చెన్నై 600053. జె.శ్యామ్‌రాజ్ వయసు 21 తండ్రి జాండెసెల్వర్, డోర్ నెం 166, 2వ వీధి, ఇందిరానగర్, చెల్లాపురం సాలై, అంబత్తూర్, తిరువళ్లూర్ జిల్లా ప్రస్తుత నివాసం హాస్పిటల్ రోడ్, వెంకటాచలం వీధి, డోర్ నెం 19/7 అంబత్తూర్, చెన్నై. ఎం, సంజయ్ కుమార్ (వయసు 22 తండ్రి మురుగన్, నెం 1. గంగై అమ్మన్ కోవిల్ వీధి, సోలాపురం, అంబత్తూర్, చెన్నై సంబంధించిన వారు వారి వద్ద నుండి 13 కిలోలు గంజాయి స్వాధీనం చేసుకుని, సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేయబడింది. విచారణలో అరెస్టు చేసిన ముద్దాయిలపై తమిళనాడులో పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలిసింది. పారిపోయిన మరో ఇద్దరు నిందితులు పట్టుకునే దిశగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. ఈ కేసులో ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన శ్రీకాళహస్తి 2 టౌన్ పోలీస్ స్టేషన్ చెందిన ఇన్స్పెక్టర్ డి నాగార్జున్ రెడ్డిని, ఎస్ఐబి పార్థసారథి సిబ్బంది బాలకృష్ణ, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, నంద కుమార్ ప్రవీణ్, సుధాకర్, రేగాన్ లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు.

# గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

### టీటీడీ తిరుపతి జెఈఓ వి.వీరబ్రహ్మం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని గోవిందరాజ స్వామివారి ఆలయంలో జూన్ 2 నుండి జూన్ 10వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి తిరుపతి జేఈఓ వి.వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జెఈవో మాట్లాడుతూ త్వరితగతిన బ్రహ్మో త్సవాల ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించా రు. వాహనసేవల సమయంలో గాంధీ రోడ్డు, కర్నాల వీధుల్లో అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రధాన రహదారుల్లో ఆర్చీలు, స్వామి వారి వాహనసేవలను భక్తులు తిలకించేందుకు వీలుగా ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేయాలన్నారు. ఆలయం, పరిసర ప్రాంతాలను విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తగినంత మంది శ్రీవారి సేవకులతో క్యూలైన్ల క్రమబద్ధీకరణ చేపట్టాలని సూచించారు. భక్తులకు స్వామివారి అన్నప్రసా దం, వాహన సేవల్లో మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయాలని ఆదేశించారు. రథోత్సవం రోజున భక్తులకు పానకం అందించాలన్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వాహనసేవల ముందు ఆకట్టుకునేలా నిపుణులైన కళాకా రులతో భజనలు, కోలాటాలు, కేరళ డ్రమ్స్, జానపద నృత్యం ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఎండకు, వర్షానికి భక్తులకు ఇబ్బందులు లేకుండా పందిళ్లు వేయాలని, శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా వాహనసేవలను ప్రసారం చేయాలని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా మెరుగ్గా ఉంచాలని సూచించారు. ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి మరింత మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. భద్రతాపరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని భద్రతాధికా రులను కోరారు. ఈ సమీక్షలో టిటిడి ఎఫ్ అండ్ సిఏవో ఓ బాలాజీ, ఎస్ ఈ (ఎలక్ట్రికల్) వేంకటేశ్వర్లు, డెప్యూటీ ఈవోలు శాంతి, లోకనాథం, ఆర్ సెల్వం, సిఎంవో నర్మద, ఆల్ ప్రాజెక్టులు పీఓ రాజగోపాల్, అన్నమాచార్య ప్రాజెక్టు లత, ఏఈవో ముని కృష్ణారెడ్డి, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116